BHARATH SAMACHAR DIGITAL

2, నవంబర్ 2025, ఆదివారం భారత్ సమాచార్

సీఐఎస్ఎఫ్ జవాన్‌కు హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి



భారత్ సమాచార్.నెట్, నల్గొండ: త్రిపురారం మండలం రాగడప గ్రామానికి చెందిన షేక్ జానీ పాషా సీఐఎస్ఎఫ్ జవాన్ నుంచి హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందారు. గతంలో రంగారెడ్డి జిల్లా, శంకర్‌పల్లి వద్ద విధులు నిర్వర్తించిన జానీ పాషా, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి జిల్లా, సూళ్లూరుపేట మండలం, శ్రీహరికోటలో హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతిపై వెళ్లనున్నారు.

ఈ సందర్భంగా ఆయన మిత్రులు, రాగడప గ్రామస్థులు పాట్టిపాక బిక్షం, దూదిమెట్ల ప్రసాద్, షేక్ ఇమామ్ అలీ, షేక్ షరీఫ్, యడవెల్లి రాజేష్, మొండికత్తి అఖిల్, ఉబ్బపల్లి బాలకృష్ణ, షేక్ చెన్ను, ధానావత్ అంజి, డీలర్ నాగు, పోషబోయిన శివ, చింతల సైదులు తదితరులు కలిసి ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

మరిన్ని కథనాలు

> పెళ్లయిన 14 రోజులకే.. రోడ్డుప్రమాదంలో నవ వధువు మృతి

© 2025 Bharath Samachar